# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
9 ఏప్రిల్ 2026


### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**పాలేరు ఏప్రిల్ 8( నినాదం)**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో,భవనాల నమునా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ,పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల





ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని,పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పేద ప్రజలకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

## శాసనసభ్యులు కాలే యాదయ్య

**చేవెళ్ళ ఏప్రిల్ 08(నినాదం):-**

పేద ప్రజలకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.బుధవారం చేవెళ్ళ నియోజకవర్గం శంకర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపాలిటీకి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 47 మంది లబ్దిదారులకు మొత్తం రూ. 20,68,000 రూపాయల గల విలువైన చెక్కులను, అలాగే కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాల కింద 50 మంది లబ్ధిదారులకు రూ. 50,05,800 విలువైన చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం నిజమైన ఆశాకిరణంగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అలాగే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

**పాలేరు ఏప్రిల్ 08( నినాదం)**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందు లు రాకుండా చూడాలని నేలకొండపల్లి తహశీల్దార్ జీ.రాంప్రసాద్సూ చించారు. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను బుధవారం సందర్శించారు. కొనుగోలు గురించి నిర్వహాకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కేంద్రం ను వినియోగించుకోవాలని సూచించారు.ఎండ త్రీవత వలన రైతులకు నీడ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో సర్పంచ్ ఏలూరి రామారావు, మండల రెవిన్యూ,ఇన్సెపెక్టర్ అల్లం రవికుమార్, మోటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో వాసంశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



## రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలి

**పాలేరు ఏప్రిల్ 08( నినాదం)**

నేలకొండపల్లి రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని పలువురు పంచాయతీ సర్పంచ్ లు కోరారు. నూతనంగా తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జీ.రాం ప్రసాద్ ను బుధవారం మండలం లోని వివిధ పంచాయతీ సర్పంచ్లు మర్యాదపూర్వకంగా కలిశారు. తన చాంబర్లో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయా గ్రామాలలో నెలకొన్న రెవిన్యూ సమస్యల గురించి వివరించారు. వాటి పరిష్కారం కొరకు చోరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ లు రాయపూడి రామారావు, బోయిన వేణు, కుక్కల నరేష్, దుడ్డెల పవన్, బొడ్డు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు గరిడేపల్లి రామారావు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు మొక్క ధాన్యాన్ని విక్రయించుకోవాలి

### కాంగ్రెస్ నాయకుల వెల్లడి

**ఆర్మూర్, ఏప్రిల్ 8 (నినాదం):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమాన్ని దృష్టి పెట్టుకొని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు పండించిన తమ మొక్క జొన్న ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను విక్రయించుకుని లబ్ధి పొందాలని కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ బుచ్చయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, సెట్ పల్లి, తొర్తి గ్రామాల సర్పంచులు పెగడ విజయకుమార్, కౌడ భూమేశ్వర్, మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి సోమ హరీష్ కుమార్ లు అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో గల సహకార పరపతి సంఘం సంగం ఆవరణలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలతో తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర రైతులు పొందాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లక్మా రంజిత్, ఉప సర్పంచులు సాయిరాం, దేవేందర్, కాంగ్రెస్ నాయకులు బిల్లాల శ్రీనివాస్, అద్వాల మనోజ్, బద్దం దేవేందర్, బద్దం అజయ్, చిన్న మే0చు శ్రీనివాస్, బబ్బూరి లింబాద్రి, లక్మ గంగాధర్, సెట్ పెల్లి ఏఈఓ ఎం. మహేష్, సొసైటీ సెక్రటరీ జి. రఘు, గ్రామస్తులు, రైతులు, సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

# సమస్యలపై ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రాలు సమర్పించిన కాంగ్రెస్ నాయకులు

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్న ఎమ్మెల్యే-పాయం

**అశ్వాపురం, ఏప్రిల్ 8 ( నినాదం):**

అశ్వాపురం మండల పరిధిలోని పలు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రాలు సమర్పించారు. మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లను అధిక సంఖ్యలో కేటాయించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, సర్పంచ్‌లు సబ్కా పిచ్చయ్య, కుంజా జాను, ఉప సర్పంచ్ హర్షా నాయక్, బూరెడ్డి వెంకటరెడ్డి, గాదె వెంకటరెడ్డి, కందుల లక్ష్మణ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కన్నెబోయిన నాగరాజు, ఎస్.కే. షర్ఫుద్దీన్, తెల్లం వీరభద్రం, రావులపల్లి వెంకటనర్సయ్య, మారం మల్లిఖార్జునరావు, కణితి పద్మ, రావులపల్లి నరసింహారావు, మోత్కురి సుబాకర్, గుడ్ల వెంకన్న, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిజ్ఞాస స్టడీ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్



**మధిర, ఏప్రిల్ 8 (నినాదం);**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరలో "జిజ్ఞాస స్టడీ ప్రాజెక్ట్ "ఎగ్జిబిషన్ చేయబడింది ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. రవీంద్ర రెడ్డి ప్రారంభించారు. సీసీఈ వారు నిర్వహించే రాష్ట్రస్థాయి స్టడీ ప్రాజెక్టుల పోటీకి పంపిన స్టడీ ప్రాజెక్టులను ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు వారు తయారు చేసి ప్రదర్శించిన ప్రాజెక్టులను చూసి అధ్యాపకులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి అరుణ, జిజ్ఞాసకో ఆర్డినేటర్ డా. ఎస్ ఇందిర, ఎన్ ఎస్ పి ఓ డా. పి. సుజాత ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మాతా, శిశు సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి... ప్రైవేటు ఆసుపత్రుల్లో పేదలతో తక్కువ ఫీజులు తీసుకోవాలి.. డాక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 8 ( నినాదం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలని, నిబంధనల ప్రకారం బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల నేపథ్యాన్ని పురస్కరించుకొని బుధవారం సేఫ్ మదర్ హుడ్ (సురక్షిత మాతృత్వం) కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాలోని అన్ని వైద్యశాలల డాక్టర్లు, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అన్ని ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ కావాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట ప్రకారం నేరం కాబట్టి ప్రజలకు అవగాహన కలిగేలా ప్రతి ఆసుపత్రిలో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఏటా పదివేలకు పైగా ప్రసవాలు జరుగుతుండగా ఇందులో సుమారు 5000 ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్నాయన్నారు. మిగిలిన వాటిలో 2500కు పైగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుగుతుండగా, మరో 2500 పైగా ప్రసవాలు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. గర్భిణి స్త్రీల వివరాలు ఆయా ప్రాంతాల్లోనే ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు తెలుస్తుంది కాబట్టి ప్రతి ఒక్క గర్భిణి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కలిగించాల్సి ఉందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ, శస్త్ర చికిత్సల ప్రసవాలతో పాటు ఇతర వైద్య సేవలకు తీసుకునే ఫీజుల వివరాలతో ఆయా వైద్యశాలలలో బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిరుపేద ప్రజలు వైద్యం కోసం తమ ఆసుపత్రులకు వచ్చినప్పుడు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో వారికి తక్కువ డబ్బులతో చికిత్స అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్ వేస్టేజీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వైద్యశాలల పరిసరాలు పరిశుభ్రతతో ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. టీబి స్క్రీనింగ్ లో జోగులాంబ గద్వాల జిల్లా వెనుకబడిందని, క్షయ రోగులకు ప్రభుత్వం నుంచి అందే సహకారాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలన్నింటిలోనూ ప్రైవేట్ వైద్యశాలల యాజమాన్యాలు కూడా పాలు పంచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి వివరించారు. అనంతరం సేఫ్ మదర్ హుడ్, గృహ ఆధారిత నవజాత శిశు సంరక్షణ, తదితర అంశాలపై ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, ప్రోగ్రాం అధికారులు ప్రసూన రాణి, రాజు, ఇతర వైద్యాధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయండి

### ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు

**పాలేరు ఏప్రిల్ 08( నినాదం)**

ప్రధానమంత్రి నిరుపేదలకు ఉచితంగా వంట గ్యాస్ అందించే ఉజ్వల యోజన ప్రత్యేక కౌంటర్ ను నేలకొండపల్లి మండలం పైనంపల్లి లో గ్రామ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని మండల ఉత్తమ సామజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. వెంటనే గ్యాస్ ఏజెన్సీ వారు స్పందించి కౌంటర్ ను ఏర్పాటుచేసి ఎలాంటి రుసుం తీసుకోకుండా ప్రభుత్వం అందించే గ్యాస్ ను అందించాలని కోరారు.



## సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు ఘన సన్మానం

**అశ్వాపురం, ఏప్రిల్ 8 (నినాదం):**

అశ్వాపురం తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి. సూర్యప్రకాష్ ని మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి దంపతులు గ్రామస్తులతో కలిసి బీజీ కొత్తూరు పర్యటనకు వచ్చిన తహసిల్దార్ కు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అధికారులు అందిస్తున్న సహకారం అభినందనీయం అని తెలిపారు. నూతన తహశీల్దార్ గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.తహశీల్దార్ జి. సూర్యప్రకాష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కొల్లు ఉప్పల్ రెడ్డి, ఆకిటి రవీందర్ రెడ్డి, పూజల రవి, సోమ వెంకటరెడ్డి, కొల్లు రవీందర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, మర్రి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా నిలయ భవనంలో మానాల మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు




**ఆర్మూర్, ఏప్రిల్ 8 ( నినాదం):**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ప్రజా నిలయ భవనంలో బుధవారం రోజున మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు ఆధ్వర్యంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకును కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. జై కాంగ్రెస్, జై సీఎం రేవంత్ రెడ్డి, జై మానాల మోహన్ అన్న అంటూ నినాదాలు చేశారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వై. శ్రీ. (ఎలాల శ్రీనివాస్ ) జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సుంకేట్ గంగ నరసయ్య, ఉప సర్పంచ్ దేవారెడ్డి, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజి గోపి,కాంగ్రెస్ నాయకులు బద్దం చిన్న గంగారం, పెండెం శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## డీసీసీ నూతన కమిటీ ప్రమాణాస్వీకారానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు

### మొదటిసారిగా జిల్లాకు వచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం పలికాం : డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, ఏప్రిల్ 8 (నినాదం)**

డీసీసీ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి నాయకుడు,, కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీసీసీ కమిటీ నూతన కార్యవర్గం కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులకు నియామకపత్రాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకం అయిన తర్వాత మహబూబ్ నగర్ కు మొదటిసారిగా వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ కు స్వాగతం పలకడానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. డీసీసీ కమిటీ నియామకంతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తల సహకారంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.



రానున్న 2029 ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడానికి ప్రతి కార్యకర్త పట్టుదలతో కృషి చేయాలని సంజీవ్ ముదిరాజ్ కోరారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం
9 ఏప్రిల్
2026


## భారతీయతకు ప్రతిరూపం గోమాతా..
# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

**ఏప్రిల్ 27న వినతి పత్రాల సమర్పణకు మెడిసమ్మ రాజు పిలుపు**

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 08 (నినాదం):** సనాతన ధర్మంలో గోమాతకు ఉన్న విశిష్టతను చాటిచెబుతూ, ఆవును జాతీయ జంతువుగా గుర్తించాలని కోరుతూ నిర్మల్ జిల్లాలో ఒక గొప్ప సంకల్పం మొదలైంది. గో సేవ సమితి ఆధ్వర్యంలో రాబోయే ఏప్రిల్ 27వ తేదీని "గోమాత గౌరవ దినోత్సవంగా" నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా దేశంలోని ప్రతి ఒక్క గో ప్రేమికుడు ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని వారు ఆకాంక్షించారు.
? భారతీయ జీవన విధానంలో గోవు కేవలం ఒక జంతువు మాత్రమే కాదు, అది కోట్ల మంది భారతీయుల ఆరాధ్య దైవం. ముప్పై మూడు కోట్ల దేవతలకు నిలయమైన గోమాతను రక్షించుకోవడం మన ధర్మం. అందుకే ఏప్రిల్ 27న ఉదయం గో ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ప్రజలందరూ తమ పరిధిలోని తహసిల్దార్ లేదా బ్లాక్ కార్యాలయాలకు తరలిరావాలని సమితి కోరింది. అక్కడ తహసిల్దార్ లేదా సబ్ డివిజనల్ అధికారుల ద్వారా భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్ , ముఖ్యమంత్రి పేరిట అధికారికంగా దరఖాస్తులను సమర్పించనున్నారు.
?ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం గోవును కేవలం పశువుగా చూడకుండా, జాతీయ గౌరవానికి చిహ్నంగా మార్చడమే. ఆవు పాలు, పంచగవ్యం మానవాళి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తున్నాయని, వ్యవసాయ రంగానికి గో సంపద వెన్నెముక అని లిమేడిసేమ్మె రాజులి ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా నుంచి గొంతెత్తిన ఈ చైతన్యం దేశమంతటా మారుమోగాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గోమాతకు జాతీయ జంతువు



హోదా కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి గ్రామం నుండి ప్రతి పట్టణం వరకు గో భక్తులందరూ ఈ వినతి పత్రాల సమర్పణ కార్యక్రమంలో పాల్గొని, భవిష్యత్తు తరాలకు గోవు యొక్క విలువను చాటిచెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గిల్లి విజయ్, కునా లింగయ్య ,సుంకరి సాయి, పల్దె మహేందర్ గవాస్కర్ భూపేష్, గో ప్రేమికులు పాల్గొనారు.

## 10న ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంపు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, ఆయుష్ డైరెక్టర్ డా. శ్రీకాంత్ బాబు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రమీల దేవి ఆదేశాల మేరకు ఈనెల 10న హోమియోపతి తండ్రి శామ్యూల్ హనుమాన్ జయంతి సందర్భంగా ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంపు నిర్వహించబడుచున్నట్లు జిల్లా ఆయుష్ వైద్యులు డా. తనూజా రాణి తెలిపారు. ఈ సందర్భంగా 10న ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు ఇల్లందు క్లబ్‌లో ఉచిత యోగా శిబిరం నిర్వహించబడునని అన్నారు. అనంతరం ఉదయం 9:30 గంటల నుండి భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆర్థరైటిస్, గ్యాస్ట్రిక్ సమస్యలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు, రక్తపోటు మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించబడునని అన్నారు. ఆయుర్వేద, హోమియోపతి యునాని వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయుష్ వైద్యులు డా. తనూజా రాణి విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిలను విజయవంతం చేయండి

**తహసిల్దార్ దండు శ్రీనివాస్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఈనెల 11న బోర్లగూడెంలో 14న ?మహాముత్తారం మండల కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిలను విజయవంతం చేయాలని మహాముత్తారం తహసిల్దార్ దండు శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు జయంతి వేడుకలకు సంబంధించిన కరపత్రాలను అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. మహనీయుల జయంతిలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఎంపీడీఓ ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ బాబా షేక్, మహనీయుల జయంతి ఉత్సావ కమిటీ అధ్యక్షులు లింగమళ్ళ దుర్గయ్య, ?ఉపాధ్యక్షులు ముక్కెర రాజమల్లు గౌడ్, ప్రధాన ?కార్యదర్శి లింగమళ్ళ శంకర్, ?కార్యదర్శి పంగ సంపత్, భూక్యా భాస్కర్, కోశాధికారి రామగిరి రాజు, ?కార్యవర్గ సభ్యులు పీక కిరణ్, గంధం రాజు,పంగ సురేందర్,బొబ్బిలి రాజు, తైనేని సంపత్,ముక్కెర వెంకటస్వామి, వెంకటయ్య లింగమళ్ళ రాజయ్య, వేముల మధుకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 11న మరిపెడలో మొక్కజొన్నల
# కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**కేసముద్రం మార్కెట్**
**వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు యాదవ్**



**డోర్నకల్ /మరిపెడ ఏప్రిల్ 08(నినాదం) :** మరిపెడ మండలం బురహాన్ పురం శివారులో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల 11వ తేదీన ప్రారంభించనున్నారు. డోర్నకల్ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద పోయిన ఐలమల్లు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లులి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం క్వింటాల్‌కు రూ. 2400 చొప్పున రైతుల నుండి మొక్కజొన్నలను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తమ పంటను తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. మధ్యవర్తుల వల్ల నష్టపోకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతుల పంటలకు న్యాయమైన ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వేగంగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు



**అమరచింత, ఏప్రిల్ 8, (నినాదం):** అమరచింత మండలంలోని ధర్మాపురం గ్రామంలోరూ, 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. బుధవారం గ్రామపంచాయతీ స్లాబ్ పనులకు సర్పంచ్ దాసరి సావిత్రమ్మ టెంకాయ కొట్టి ప్రారంభించారు. సందర్భంగా సర్పంచి సావిత్రమ్మ మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ అదే విధంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం గ్రామ పెద్దలు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి స్థలాన్ని దానంగా ఇచ్చారని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న సహాయానికి గ్రామ ప్రజలందరూ రుణపడి ఉంటారని సర్పంచ్ అన్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను సర్పంచ్ పర్యవేక్షించారు పనులను నాణ్యతతో పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్, ధర్మపురం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బిఎస్పి ఆవిర్భావ వేడుకలను
# విజయవంతం చేయండి



**అమరచింత, ఏప్రిల్ 8, (నినాదం):** ఈనెల 14న మహబూబ్నగర్ జిల్లా లో జరుగు అంబేద్కర్ 135వ జయంతి బిఎస్పి పార్టీ ఆవిర్భావ వేడుకలకు ఆత్మకూరు అమరచింత మండలాల్లోని వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున భారీగా తరలిరావాలని వనపర్తి జిల్లా ఇన్చార్జి మాసన్న పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన్ సమాజ్ పార్టీ అంచలంచలుగా ఎదుగుతూ మూడవ అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని ఆయన అన్నారు. ఆనాడు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ పార్టీగా ఎదగడానికి మాన్యవార్ కాన్సిరాం తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా భారతదేశానికి గుండెకాయ అయినటువంటి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి బెహన్ కుమారి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన ఘనత మాన్య వార్ కాన్సిరాం కు దక్కిందని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో జరుగు బహిరంగ సభకు బహుజన లందరూ హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ ఉమ్మడి మండలాల ఇన్చార్జి ఏబి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి భారీ బహిరంగ
# సభను విజయవంతం చేయండి



కమలాపూర్ ఏప్రిల్ 8 (నినాదం) బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 14న అంబేద్కర్ 135వ జయంతి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బి ఎస్ పి పార్టీఁ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా అంబాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బస్టాండ్ కూడలి వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించారని తెలిపారు. అదిలాబాద్ జోన్ (వన్) పరిధిలో అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాలు ఉన్నాయని చెప్పారు. ఈ ఆదిలాబాద్ జోన్ స్థాయిలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని మహాత్మ జ్యోతి రావు పూలే (సర్కస్ గ్రౌండ్) మైదానంలో ఈనెల 14న సాయంత్రం బి ఎస్పి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గంలోని బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అగ్రకులాల పేదలందరూ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ అభిమానులు, కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ ,బిఎస్పి నాయకులు మారపల్లి మొగిలయ్య, మంద సమ్మయ్య, మామిండ్ల మల్లయ్య యాదవ్, మంద జగన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై
# ఈడీని కలిసిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్



**కోదాడ,ఏప్రిల్ 8(నినాదం):** కార్మికుల సంక్షేమం, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కోదాడ డిపో కమిటీ సభ్యులు బుధవారం డిపో మేనేజర్ కార్యాలయంలో ఈడీ ఖుష్యా షాఖాన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్మికుల హక్కులు, సౌకర్యాలు, సేవా పరిస్థితుల మెరుగుదలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ఈడీ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలను పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షుడు, కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్‌తో పాటు కోదాడ డిపో కమిటీ సభ్యులు కే.వి. రత్నం, అంజలి, రాంబాబు, రామ్ మూర్తి, సంజయ్ గాంధీ, జ్యోతి, భాగ్యారావు, శ్రీను, పెయింటర్ శ్రీను, భిక్య, సుధారాణి పాల్గొన్నారు.

# మునగాల పోలీసుల వినూత్న చర్య

**పశువుల కొమ్ములకు రెడ్ రేడియం స్టిక్కర్లు**



**మునగాల,ఏప్రిల్ 8(నినాదం):** వేసవికాలంలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మునగాల పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జాతీయ రహదారి–65 వెంట ఉన్న ముకుందాపురం గ్రామంలో గేదల కొమ్ములకు రెడ్ రేడియం స్టిక్కర్లు అమర్చారు. జాతీయ రహదారి–65పై ప్రతి వేసవిలో రాత్రి వేళల్లో పశువుల కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో పశువులతో పాటు ప్రయాణికులు కూడా ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు మునగాల పోలీసులు ముందడుగు వేసి ముకుందాపురం గ్రామంలో గేదల కొమ్ములకు రెడ్ రేడియం స్టిక్కర్లు అమర్చారు. ఈ స్టిక్కర్లు రాత్రి వేళల్లో వాహనదారులకు స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించడంలో ఉపయోగపడతాయని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములమ్మ, సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్, జాతీయ రహదారి అధికారి ఫణీంద్ర, పశువైద్య అధికారి భాస్కర్, హరిత, నరసింహారావు, గోపాలమిత్ర నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలను చంపినట్లైతే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారు

**డాక్టర్ జి వి రమేష్, పశు వైద్య, పశు సంవర్ధక అధికారి**

**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్8 (నినాదం) :** జిల్లాలో కొన్ని ప్రాంతాలలో వీధి కుక్కలను అమానవీయంగా హింసిస్తున్నట్లు వాటిని చంపుతున్నట్లు సమాచారం తెలియ వచ్చింది. చట్టాన్ని అతిక్రమించి నేరం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. వీధి కుక్కలను చంపినట్లైతే జంతు సంరక్షణ చట్టాలు 1960 ప్రకారం. డాక్టర్ రమేష్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెక్షన్ 11(1)(l): అనవసరమైన క్రూరత్వాన్ని ఉపయోగించి ఏ జంతువునైనా (వీధి కుక్కలతో సహా) వికృతం చేయడం లేదా చంపడాన్ని నిషేధిస్తుంది. సెక్షన్ 11(1)(i): ఆకలి లేదా దాహం కారణంగా బాధపడే అవకాశం ఉన్న పరిస్థితులలో ఏదైనా జంతువును వదిలివేయడాన్ని నిషేధిస్తుంది జంతు జనన నియంత్రణ (కుక్కల) నియమాలు, 2023: PCA చట్టం ద్వారా నిర్దేశించబడిన ఈ నియమాల ప్రకారం వీధి కుక్కలను చంపడం లేదా "వేరే ప్రదేశానికి తరలించడం" చట్టవిరుద్ధం. వాటికి తప్పనిసరిగా సంతాన నిరోధక శస్త్రచికిత్స చేసి, టీకాలు వేసి, వాటి అసలు ప్రదేశానికి తిరిగి పంపాల్సిఉంటుంది ఈ చట్టంతో పాటు, ఈ హత్యలు భారత శిక్షా స్మృతి (BNS)లోని సెక్షన్ 325 పరిధిలోకి వస్తాయి. ఈ సెక్షన్ల ప్రకారం కుక్కలను చంపడం, విషం పెట్టడం లేదా గాయపర చడం అనేవి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించదగిన శిక్షార్హమైన నేరం. కాబట్టి ఎవరు కూడా చట్టాన్ని అతిక్రమించవద్దని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడినట్లైతే వెంటనే జిల్లా కలెక్టర్ గారి కార్యాలయానికి కానీ జిల్లా పశువైద్యాధికారి కి కానీ, సమీప పోలీస్ స్టేషన్లో కానీ తెలియజేసినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుంది. దీనిపై విస్తృత అవగాహన కల్పించవలసిందిగా గ్రామపంచాయతీలు మరియు జిల్లా పంచాయతీ అధికారిని కోరడమైనది. ప్రజలందరూ జంతువులు ,కుక్కలు ఎడల ప్రేమ ,దయ ,కరుణతో ఉండాలని మరియు వాటిని హింసించకూడదు.

## మరణించిన హోంగార్డ్ కుటుంబాన్ని ఆదుకుంటాం



**భూపాలపల్లి ఏప్రిల్ 8 (నినాదం) :** భూపాలపల్లి పిఎస్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రంజిత్ కుటుంబానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మృతుని కుటుంబాన్ని ఓదార్చి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఈ కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మృతుని కుటుంబానికి పోలీస్ శాఖ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేశారు

# ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యం

**త్వరలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం**
**మహాలక్ష్మి పథకంలో భారీగా స్మార్ట్ కార్డుల పంపిణీ**
**గ్రామాలకు కొత్త బస్సు సౌకర్యాలు హామీ**
**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్యా షాఖాన్**



**కోదాడ,ఏప్రిల్ 8(నినాదం):** కోదాడ ఆర్టీసీ డిపోను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్యా షాఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిపో కార్యకలాపాలు, బస్టాండ్ నిర్వహణ, ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల రెండు డిపోలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని, ఆ ప్రణాళికలో భాగంగానే కోదాడ డిపోను సందర్శించినట్లు తెలిపారు. బస్టాండ్‌లో పరిశుభ్రత, సదుపాయాలు, సిబ్బంది పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన, అక్కడి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు. కోదాడలో నూతన బస్టాండ్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రూ.16.90 కోట్లతో కోదాడ బస్టాండ్ అభివృద్ధి చేయనున్నట్లు, అలాగే హుజూర్నగర్ బస్టాండ్‌ను రూ.3.5 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళల కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద స్మార్ట్ కార్డుల పంపిణీపై కూడా ఆయన మాట్లాడారు. ప్రతి నెల సుమారు 5 లక్షల స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినట్లు వివరించారు. ప్రాంతీయ రవాణా సౌకర్యాలను మెరుగుపరచే దిశగా కోదాడ--నడిగూడెం వయా ఖమ్మం మార్గంలో కొత్త బస్సు సర్వీసును ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా కోదాడ మండలంలోని గణపవరం, చనుపల్లి గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జానీ రెడ్డి, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, సీఐ నాగశ్రీతో పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
9 ఏప్రిల్
2026

# మూడుచెక్కలపల్లిలో నీటి కష్టాలకు ముగింపు

**పంచాయతీ చొరవతో మోటారు ఏర్పాటు, సరఫరా పునరుద్ధరణ**

**నల్లబెల్లి, ఏప్రిల్ 8 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి లో,వేసవి తీవ్రతతో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ముదురుతున్న నేపథ్యంలో గ్రామంలో నెలకొన్న నీటి కొరతకు పంచాయతీ తక్షణ పరిష్కారం చూపింది. అంగోతు కోటియా నివాస సమీపంలోని బోరు బావికి కొత్త మోటారు సెట్ ఏర్పాటు చేయడంతో కొంతకాలంగా నిలిచిపోయిన తాగునీటి సరఫరా మళ్లీ ప్రారంభమై గ్రామ ప్రజలకు ఊరట లభించింది.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ సపావట్ కవితా దేవు నాయక్ తక్షణ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించడం విశేషం. వేసవి కాలంలో నీటి అవసరాలు పెరుగుతాయని ముందుగానే అంచనా వేసి



మోటారు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నీరు జీవనాధారం అని, ప్రతి ఒక్కరూ దానిని ఆదా చేసుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల మెరుగుదలకు పంచాయతీ కట్టుబడి పని చేస్తోందని, అవసరమైన చోట్ల తక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కొత్త మోటారు అమలుతో గ్రామంలో తాగునీటి కొరత,గణనీయంగా తగ్గుతుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఈ చర్య ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని గ్రామస్తులు తెలిపారు. గతంలో నీటి కొరత ఉండేది , ఇప్పుడు ఆ ఇబ్బందులు తొలగిపోయాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బానోతు మంగణ, సపావట్ యాకన్న, గ్రామ కరోబార్ శ్యాంసుందర్, పంచాయతీ సిబ్బంది యాకయ్య, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొని పనులు పూర్తిచేశారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన పంచాయతీపై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## చలి వేంద్రం ప్రారంభించిన సర్పంచ్ సరిత ఠాగూర్




**కొత్తగూడెం, ఏప్రిల్8(నినాదం) :** చంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని రామాంజనేయ కాలనీ ఆటో స్టాండ్ సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ చలి వేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సరిత ఠాగూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చలి వేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, సిపిఐ నాయకులు నాని, ఉపసర్పంచ్ కోదూరి నాగేష్, సిపిఐ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ బాబ్జి, వార్డ్ సభ్యులు, ఆర్.ఎం.పి డాక్టర్ బయ్యా, ఆటో డ్రైవర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కోట నాగభూషణం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన డా.వాసిరెడ్డి రామనాథం



**మధిర, ఏప్రిల్ 8 (నినాదం):** మధిర మండలం రాయపట్నం గ్రామస్తులు సుపరిచితులు విశ్రాంత ఉపాధ్యాయులు రాయపట్నం మాజీ సర్పంచ్ కోటా నాగభూషణం (86 సంవత్సరములు) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేసిన ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. అలాగే మధిర మండల టిడిపి అధ్యక్షులు మారేడు పుల్లారావు, జిల్లా తెలుగు మహిళా నాయకురాలు కోనేరు రాణి, మధిర మున్సిపల్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు (బాబు), మధిర టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి షర్తు వెంకటేశ్వర్లు తదితరులు. స్వర్గీయ నాగభూషణం ఉపాధ్యాయ వృత్తి పరంగాను, వివిధ ఇతర హోదాలలో అందించిన సేవలు అభినందనీయం, చిరస్మరణీయం, ఆదర్శనీయం , స్పూర్తిదాయకమని డాక్టర్ రామనాథం కొనియాడారు.

## రాధిక పాఠశాలపై వచ్చిన ఆరోపణలు అసత్యం

**ప్రిన్సిపాల్ నరేష్**





**మణుగూరు, ఏప్రిల్8 (నినాదం) :** మణుగూరు పట్టణంలోని రాజీవ్ గాంధీ నగర్‌లో నడు స్తున్న రాధిక పాఠశాలపై ఇటీవల కొన్ని వార్తా మాధ్యమాల్లో ప్రచురి తమైన వార్తలు పూర్తిగా అసత్యం, ఆధారరహితం అని పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ, పాఠశాల ప్రారంభం నుంచే ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ, సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే సంస్థను నిర్వహిస్తున్నా మని తెలిపారు. కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా అపోహల కారణంగా పాఠశాల ప్రతిష్టను దెబ్బతీయడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు సంపూర్ణ విశ్వాసం ఉందని, అదే నమ్మకంతో తమ పిల్లలను ఇక్కడ చదివిస్తున్నారని నరేష్ పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలు, ఆధునిక వసతులు కూడా విద్యార్థులకు అంది స్తున్నామని చెప్పారు. పాఠశాలపై తల్లిదండ్రుల ఆదరణను తట్టుకోలేక కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ విధమైన అసత్య వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు సవివరంగా విచారణ జరిపి నిజానిజాలు వెలికితీసి, తప్పుడు ప్రచారం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలపై ఎలాంటి అనుమానాలు ఉన్నా ఎప్పుడైనా ప్రత్య క్షంగా వచ్చి పరిశీలించవచ్చని, అవసరమైన పత్రాలను చూపించ డానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల యాజ మాన్యం కట్టుబడి పనిచేస్తుందని ప్రిన్సిపాల్ నరేష్ వెల్లడించారు.

## డీఈఓ భోజన్నకు టీయూడబ్ల్యూజే (IJU) వినతి

కొండూరి రవీందర్

వెంకన్నగారి భూమయ్య



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 08 (నినాదం):** ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం కల్పించాల్సిన ఫీజు రాయితీలను తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (IJU) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి (ణజూ) దర్శనం భోజన్నను యూనియన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

**ఫీజు మాఫీపై నిర్లక్ష్యం తగదు:** ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య మాట్లాడుతూ.. సమాజ హితం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం గుర్తించిందని, అందులో భాగంగానే వారి పిల్లల విద్య కోసం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీలు కల్పించిందని గుర్తు చేశారు. అయితే, నిర్మల్ జిల్లాలోని పలు కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయని మండిపడ్డారు. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు మాఫీ ఇవ్వకుండా పూర్తి స్థాయిలో ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

**డీఈఓ సానుకూల స్పందన:** జర్నలిస్టుల విజ్ఞప్తిపై జిల్లా విద్యాశాఖాధికారి సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ప్రభుత్వ నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఏ పాఠశాలైనా జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వడానికి నిరాకరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, అటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జరిగిన ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (×జీఖ) జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జల్ల మనోజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి సట్ల హన్మండ్లు, దాసరి వేణు, సభ్యులు బ్రహ్మం, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వ దినోత్సవం



**మహదేవపూర్ ఏప్రిల్ 8, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని 1,8 వ అంగన్వాడి కేంద్రాలలో మాతృత్వ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి చైర్ పర్సన్ సర్పంచ్ హసీనాబాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, వార్డు సభ్యురాలు లావణ్య, అంగన్వాడీ టీచర్లు సుజాత, నాగలత, ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు, ఆశా వర్కర్ లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ శ్రేణులు




**దమ్మపేట, ఏప్రిల్ 8(నినాదం):** కిసాన్ న్యాయ సత్యాగ్రహ పది రోజుల దీక్షలో భాగంగా 5వ రోజు వరంగల్ జిల్లా కేంద్రంలో పోచమ్మ మైదాన్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ సారథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 5 నియోజకవర్గాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమారు 60 మంది గురువారం దీక్షలో పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు. ఇండో అమెరికన్ ట్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, బిజెపి ప్రభుత్వం రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని, ఈ ఇండో అమెరికన్ ట్రేడింగ్ విధానం ద్వారా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్రధానమంత్రి మోడీ ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాలకుర్తి సుమిత్, దమ్మపేట కాక రమేష్, ములకలపల్లి కోడిమే వంశీ, అన్నపురెడ్డిపల్లి వేముల నరేష్, చంద్రుగొండ చిన్నంశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెన్సస్ 2027పై కసరత్తు ప్రారంభం

**నల్లబెల్లిలో అధికారులకు సమగ్ర మార్గదర్శకాలు**



**నల్లబెల్లి, ఏప్రిల్ 8 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సెన్సస్ 2027 కార్యక్రమానికి సంబంధించి ప్రాథమిక ఏర్పాట్లు వేగవంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు ముఖ్య సమావేశం నిర్వహించి, సెన్సస్ నిర్వహణపై అధికారులకు విస్తృత స్థాయిలో దిశానిర్దేశం చేయడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) కల్పన పాల్గొని, హెచ్ ఎల్ బి( హౌస్ లిస్టింగ్ బుక్స్) సృష్టి విధానం, డేటా సేకరణలో పాటించాల్సిన నియమాలు, ప్రాథమిక సమాచార సేకరణలో ఖచ్చితత్వం వంటి అంశాలపై సవివరంగా వివరణ ఇచ్చారు. గ్రామ స్థాయిలో గృహాల లెక్కింపు, కుటుంబ వివరాల నమోదు, భౌగోళిక పరిమితుల నిర్ధారణ వంటి అంశాలు సెన్సస్‌లో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా సెన్సస్ చార్జ్ ఆఫీసర్ తహసిల్దార్ పప్పు కృష్ణ మాట్లాడుతూ, సెన్సస్ ద్వారా సేకరించే గణాంకాలు ప్రభుత్వ అభివృద్ధి పథకాల రూపకల్పనకు పునాది అవుతాయని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. మండల పంచాయతీ అధికారి రవి, ఏఎస్ ఓ,అనిల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంపత్ చామంతి ,పాల్గొని, పంచాయతీ సెక్రటరీలు, జిపిఓలు, బిఎల్వోలుకు ప్రాయోగిక సూచనలు అందించారు. గ్రామాల్లో హౌస్ లిస్టింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయడం, డేటాను ఖచ్చితంగా నమోదు చేయడం, అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ సమావేశంలో పాల్గొన్న పంచాయతీ సెక్రటరీలు, బిఎల్వోలు సెన్సస్ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకుని, తమ ప్రాంతాల్లో సమర్థవంతంగా అమలు చేయడానికి సిద్ధమయ్యారు. సెన్సస్ 2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఖచ్చితమైన గణాంకాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు,పునరుద్ఘాటించారు.

## ఆరోగ్యలక్ష్మి వినియోగించుకోండి

**కోహెడ, ఏప్రిల్ 08 (నినాదం) :** కోహెడ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం--2లో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించారు. సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పోషకాహార లోపాలకు గురికాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయానికి అంగన్వాడి కేంద్రానికి హాజరై పోషకాహారం పొందాలని తెలిపారు. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడి కేంద్రాల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించారు. అంగన్వాడి నుంచి ప్రాథమిక పాఠశాలకు వెళ్లే ముగ్గురు విద్యార్థినులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి. విజయ, ఆయా బందెల లక్ష్మి, ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు, సామాజిక కార్యకర్త డా. వేల్పుల శంకర్, బీసీ కాలనీ ప్రధానోపాధ్యాయులు దర్శనాల నారాయణ, సిఏ హేమలత, ఆశా వర్కర్ కొంకటి అశ్విని, విద్యార్థులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# పోడు రైతులకు పెద్ద ఊరట

**మొక్కజొన్నకు కనీస మద్దతు ధరతో భరోసా**

**నల్లబెల్లి, ఏప్రిల్ 8 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అడవి ప్రాంతాల్లో పోడు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని పెద్ద ఊరట కలిగించింది. పోడు భూముల్లో పండించిన మొక్కజొన్నకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) అమలు చేయనున్నట్లుప్రకటించడంతో మండలంలోని పోడు రైతుల్లో ఆశలు చిగురించాయి. ఇప్పటి వరకు మధ్యవర్తుల ఆధీనంలో తక్కువ ధరలకు తమ పంటను విక్రయించాల్సి వచ్చిన పోడు రైతులకు ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా మారనుంది. పోడు హక్కు పత్రం లేదా అడవి హక్కుల చట్టం (ఆర్వో ఎఫ్ ఆర్) పట్టా కలిగిన రైతులు తమ మొక్కజొన్నను ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల ద్వారా సరైన ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించడం జరిగింది.అధికారుల వివరాల ప్రకారం, ఎకరానికి గరిష్టంగా 25 క్వింటాళ్ల వరకు మొక్కజొన్న కొనుగోలు చేయనున్నారు. రైతులు ముందుగా నమోదు చేసుకుంటే టోకెన్ విధానం ద్వారా తేదీలు కేటాయించి, నిర్ణీత కొనుగోలు కేంద్రాల్లో పంటను స్వీకరించనున్నారు. తేమ శాతం 18% లోపు ఉండేలా ధాన్యాన్ని సిద్ధం చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించని పంటను తిరస్కరించే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. అవసరమైన పత్రాలు సమర్పించిన వెంటనే వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయబడతాయి. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.కొనుగోలు పూర్తైన అనంతరం రైతులకు చెల్లింపులు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయబడతాయని స్పష్టం చేశారు. దీంతో మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతులకు న్యాయమైన ధర లభించే అవకాశాలుమెరుగుపడతాయి.ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలు ఆఫర్ చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ మద్దతు ధర రైతులకు భరోసానిచ్చే అంశంగా మారింది. దీంతో పోడు రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపై విశ్వాసం పెంచుకుంటున్నారు.పోడు హక్కు పత్రం లేని రైతులు వెంటనే ఎంఆర్ఓ కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన పత్రాలు



పొందాలని అధికారులు సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ పథకాలను పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.పోడు రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం మైలురాయిగా నిలుస్తుందని వ్యవసాయ వర్గాలు,అభిప్రాయపడుతున్నాయి.

గురువారం, తెలంగాణ
09 ఏప్రిల్ 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (నినాదం)**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల ప్రకటించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ, త్వరలో ప్రకటించబోయే డివిజన్ కమిటీలపై వారు చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవలసిన అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ పలు సలహాలు, సూచనలు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పత్రికా ప్రకటనలో వివరించారు.

## రాజీవ్ రహదారి రోడ్డు విస్తరణలో దేవాలయాలను కాపాడాలి



**అల్వాల్, ఏప్రిల్ 8 (నినాదం) :** అల్వాల్ మెయిన్ రోడ్రాజీవ్ రహదారి రోడ్డు విస్తరణ భాగంలో గురవుతున్న దేవాలయాలను కాపాడాలని కోరుతూ, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో లోతుకుంట ముత్యాలమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మరియు శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ సభ్యులు, ఆనంద్, రాజేష్ కన్న గౌడ్, డోలి రమేష్, కృష్ణ, శ్రీశైలం, నాగరాజు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ పూలే అడుగుజాడల్లో యువత పయనించాలి

### మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్



**జవహర్ నగర్, ఏప్రిల్ 8(నినాదం):** కుల రహిత సమాజ నిర్మాణానికి మహాత్మ జ్యోతిరావ్ పూలే కృషి మరువలేనిదని, యువత ఆయన అడుగుజాడల్లో పయనించాలని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. మహాత్మజ్యోతిరావ్ పూలే విగ్రహ ఆవిష్కరణను జవహర్ నగర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో బుధవారం గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ మహిళలు చదువుతోనే అభివృద్ధిచెందుతారని మొదటగా భావించి సావిత్రిభాయికి చదువు నేర్పించి ఆదర్శవంతంగా నిలిచాడనిగుర్తు చేశారు. అంబేద్కర్ నగర్ లో రేపు నిర్వహించే పూలే విగ్రహావిష్కరణను కులసంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ మేయర్ కావ్య, శ్రీకాంత్ యాదవ్, పూలే విగ్రహ దాత రాజుయాదవ్, జిట్టా శ్రీనివాస్ రెడ్డి,సదానంద్, సత్యం, పరశురామ్, ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

### సుచిత్రలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్రలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం సమృద్ధి సాధించుటకు ముందుకు రావాలని సూచించారు. ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఈ క్యాంటీన్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రవణ్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, లక్ష్మీ చౌదరి, మైసీగారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, రంగయ్య, బాలప్ప, సుజాత యాదవ్, నాగ, రేవతి, మాధురి, కూన చింటూ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలి

## విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు



**వికారాబాద్, ఏప్రిల్ 8(నినాదం ):** సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నట్లు జిల్లా విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మహేష్ , కన్వీనర్ బుచ్చి రెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ డివిజన్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె విరమణ చేసేది లేదని వారు ప్రభుత్వానికి, యజమాన్యానికి హెచ్చరించారు. విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం యజమాన్యం మొండి వైఖరి విడి ఆర్టిజన్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాల నుంచి వెట్టి చాకిరి చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను ప్రభుత్వం, యజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కార్మికుందరికీ విద్యుత్ శాఖలో ఒకే సంస్థ ఒకే రూల్స్ ఉంటుంది కానీ మన విద్యుత్ శాఖలో మాత్రం చట్టానికి విరుద్ధంగా రెండు రూల్స్ ప్రైవేటు సెక్టార్ లో ఉన్నటువంటి 1947 బ్రిటిష్ కాలం నాటి చట్టం స్టాండింగ్ ఆర్డర్ అమలు చేసి ఆర్టిజన్ కార్మికులకు అన్యాయం చేశారని వారు తెలిపారు. విద్యుత్ సంస్థలో సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్నది ఆర్టిజన్ కార్మికులు కన్వర్షన్ చేయలేదని, ఇప్పటివరకు ప్రమోషన్ కూడా ఇవ్వకుండా ఆర్టిజన్ కార్మికుల ఇబ్బందులకు గురి చేస్తున్నాన్నారు. 24 గంటల ఇంక్రిమెంట్ ను అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తూ చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. కావున విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే రూల్స్ ఏపీఎస్ఈబి రూలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలనీ, విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలనీ, కార్మికులందరినీ రెగ్యులర్ చేసి ఒకే రూల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో జీఓ నెం.11 ప్రకారం పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలనీ, వెంటనే 2026 పీఆర్సీ అమలు చేయాలన్నారు. నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రమాదాలను లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు విద్యుత్ సంస్థ యజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేసిన వినతులను యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ,అక్తర్ అలి, బాల్ రాజు, సుబన్, వెంకటయ్య ,అశోక్, కిరణ్, సురేష్ , దేవమ్మ, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు, బాలింతలకు అవగాహన సదస్సు





**పాలేరు ఏప్రిల్ 08( నినాదం)**
బుధవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెరువు మాదారం పరిధిలోని చెరువు మాదారం సబ్ సెంటర్ నందు వైద్యాధికారి డాక్టర్.ఆర్. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్. ఎం డి సన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగముగా సురక్షిత మాతృత్వం గురించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన సదస్సు జరగడం జరిగింది. ముందుగా వైద్యాధికారి డాక్టర్. సన,మాట్లాడుతూ గర్భిణి అని తెలిసిన వెంటనే సురక్షిత మాతృత్వం కోసం ప్రతి గర్భిణీ స్త్రీ వీలైన త్వరగా నమోదు చేసుకోవాలి తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరిగే గర్భిణి స్త్రీల పరీక్షకు కనీసం 4 సార్లు డాక్టర్ చే చెకప్ చేయించుకోవాలి అలానే స్త్రీ ప్రత్యేక నిపుణులు,చే కనీసం రెండుసార్లు పరీక్ష చేయించుకోవాలి క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు మరియు క్యాల్షియం మాత్రమే ప్రతిరోజు మింగాలి, మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి,విశ్రాంతి తీసుకోవాలి సాధారణ కాన్పు కోసం ఆశా కార్యకర్తలు తెలియజేసే చిన్న చిన్న వ్యాయామం కూడా చేయాలి,మరియు అంగన్వాడి ద్వారా ఇచ్చే పౌష్టికాహారం కూడా తీసుకోవాలి. సురక్షిత కాన్పు కోసం ప్రతి గవర్నమెంట్ ఆసుపత్రి నందు సాధారణ ప్రసవం అయ్యే విధంగా సూపర్వైజర్స్ సిస్టర్స్ మరియు ఆశా కార్యకర్తలు యొక్క సలహాలు సూచనలు పాటించాలి ప్రసవ అనంతరం తల్లి కనీసం ఆరు వారాలు విశ్రాంతి తీసుకోవాలి చిన్నచిన్న సమస్యలు ఉంటే వెంటనే డాక్టర్ ని సంప్రదించాలి బిడ్డ పుట్టిన వెంటనే జీరో డోస్ నుండి క్రమం తప్పకుండా అన్ని వాక్సినేషన్ వేయించడం వల్ల తల్లి బిడ్డ సురక్షితంగా ఉండి ఆరోగ్యంగా ఉంటుంటారు గనుక తల్లులందరూ గమనించి సలహాలు సూచనలు పాటిస్తారని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమానికి హెచ్ ఈ ఓ చంద్రశేఖర రావు ఏఎన్ఎం ఏఎన్ఎం పి భవాని ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు

**చేగుంట : ఏప్రిల్ 8 (నినాదం):** టీవీ ఏఈ జె ఏసి, రాష్ట్ర కమిటీ, పిలుపులో భాగంగా, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటు , వంటి ఆర్టిజన్స్, మరియు ఇతర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మెదక్ విద్యుత్ యస్, ఈ ఆఫీస్ వద్ద, జరుగుతున్న సమ్మె కు సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుది. ఈ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ, విద్యుత్ సంస్థలో సంస్థను నమ్ముకొని దాదాపు 20, 25 సంవత్సరాల నుండి ఆర్టిజన్స్, పనిచేస్తున్నారని. గత ప్రభుత్వం ఈ సంస్థలో 23667 ఆర్టిజన్స్ ను ఈ సంస్థలో విలీనం, చేసుకోవడం, జరిగిందని కానీ, విద్యుత్ సంస్థ పుట్టినప్పటి నుండి, ఏపీ, ఎస్ ఈ బి, ఒకటే రూల్స్ అమలు జరుగుతుందని, ఈ రూల్ కాకుండా స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ఆర్టిజన్స్ ఈ సంస్థలో విలీనం చేసుకోవడం, జరిగిందన్ని ఒకే సంస్థలో ఒకే రూల్స్ ఉండాల్సింది పోయి, బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ ఆర్టిజన్స్ కి ఇవ్వడం జరిగిందన్ని ఆ ఆర్డర్ ప్రకారం అయినా ఐదు సంవత్సరాలు తర్వాత గ్రేడ్ చేంజ్ ప్రమోషన్స్ ఇవ్వాలన్ని నేటికీ ఎనిమిది సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఎలాంటి గ్రేడ్ చేంజ్ లేదు ఎలాంటి ప్రమోషన్స్ లెవన్నీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రాకముందు, ఆనాడు పాదయాత్రలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , అలాగే విద్యుత్ శాఖ, మంత్రి బట్టి విక్రమార్క, పాదయాత్రలో , మా ప్రభుత్వం, రాగానే ఆర్టిజన్స్, అందరిని పర్మనెంట్ చేస్తామని, హామీ ఇచ్చారాన్ని ,ఈ ప్రభుత్వం వచ్చి కూడా దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తుంది. అయినా ప్రభుత్వం గానీ, యాజమాన్యంలో గాని ఎలాంటి స్పందన లేదు, అన్ని ఈ విద్యుత్ సంస్థలో ఉన్న తొమ్మిది సంఘాలను ఏకమై జేఏసీగా ఏర్పడడం, శుభపరిణామం అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ కింద డిమాండ్స్ పరిష్కరించాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

**డిమాండ్స్**



1. విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలి
2. APSEB సర్వీస్ రూల్స్ అమలు చేయాలి
3. ఆర్టిజన్ కాకుండా మిగిలిపోయిన నాన్ ఆర్టిజన్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలి
4. ఆన్ మాన్ కార్మికులను ఈ సంస్థలో విలీనం చేసుకోవాలి
5. పీస్ రేట్ కార్మికుల్ని మరియు మీటర్ రీడర్స్ ని జీవో నంబర్ 11 ప్రకారం వేతనాలు ఇవ్వాలి
6. 2026 పి ఆర్ సి కమిటీ వెంటనే వేయాలి.జరిగే సమ్మెకు సిఐటియు మెదక్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కావున జిల్లాలోని కార్మికులందరూ పెద్ద ఎత్తున సమ్మె లో పాల్గొని ప్రభుత్వం యాజమాన్యం,మెడలు వంచి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ (సిఐటియు) యూనియన్ జిల్లా కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్ ఉపాధ్యక్షులు రాజు నాయక్, సురేష్ , భాను ప్రసాద్ పృధ్వీరాజ్ జిన్నా నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..!

### తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### టియుజెఏసి రాష్ట్ర సహాయ కార్యదర్శి శంకర్

**దుబ్బాక, ఏప్రిల్ 08: (నినాదం)**



తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారుల కోసం ప్రత్యేక ఉద్యమ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొమ్ము శంకర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమాల్లో ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒక్క ఉద్యమకారునికి వేతనంతో కూడిన ఉద్యోగం, 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చి మాటమర్చని అన్నారు. అంతేకాకుండా ఉద్యమకారునికి రూ. 25 లక్షల జీవిత బీమా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. డిమాండ్లకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అమలకు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టి యు జేఏసీ నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం స్కూల్ బాత్రూం ప్రారంభం



**మల్లాపూర్, ఏప్రిల్ 08 (నినాదం) :** విద్యార్థుల సౌకర్యార్థం మల్లాపూర్ మండలం కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతన బాత్రూంను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ బాత్రూం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడటం వల్ల విద్యార్థులకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త దాంరాజ్ పల్లి సర్పంచ్ ఏగ్యారపు లింబాద్రి, పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ హరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం సుధాకర్ రెడ్డి, మల్లాపూర్ మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**అశ్వాపురం, ఏప్రిల్ 8 ( నినాదం):** అశ్వాపురం మండల పరిధిలోని పలు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రాలు సమర్పించారు. మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లను అధిక సంఖ్యలో కేటాయించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, సర్పంచ్‌లు సబ్కా పిచ్చయ్య, కుంజా జాను, ఉప సర్పంచ్ హర్షా నాయక్, బూరెడ్డి వెంకటరెడ్డి, గాదే వెంకటరెడ్డి, కందుల లక్ష్మణ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కన్నెబోయిన నాగరాజు, ఎస్.కే. షర్ఫుద్దీన్, తెల్లం వీరభద్రం, రావులపల్లి వెంకటనర్సయ్య, మారం మల్లిఖార్జునరావు, కణితి పద్మ, రావులపల్లి నరసింహారావు, మోత్కురి సుబాకర్, గుడ్ల వెంకన్న, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ మెషిన్ అందజేత



**దుబ్బాక, ఏప్రిల్ 08: (నినాదం):** దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 10వ వార్డు కౌన్సిలర్ బడుగు రాజు, 11వ వార్డు నందాల శ్రీకాంత్ ల సమక్షంలో, వార్డు ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వార్డులలో దోమల, కీటకాల నియంత్రణ కోసం బల్ల శిరీష చంద్రశేఖర్ తమ తల్లిదండ్రులు బల్ల విజయలక్ష్మి – నందయ్య స్మారకార్థం సొంత ఖర్చుతో బుధవారం ఫాగింగ్ మెషిన్ (ఫోగ్గింగ్ మెషిన్ ) యంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు పెద్దలు, యువకులు, ప్రజలందరూ కలిసి శిరీష చంద్రశేఖర్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే వస్తువును విరాళంగా ఇవ్వడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ క్లబ్ అధ్యక్షులు ఎర్రగుట్ట ప్రసాద్, నాయకులు పెంబర్తి శ్రీశైలం, అస రవి, డాక్టర్ అరుణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు బీజేపీ- రావుల శేషగిరి సంకల్ప యాత్ర



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (నినాదం):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "గడప గడపకు బీజేపీ" కార్యక్రమంలో భాగంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్, మాజీ డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో "సంకల్ప యాత్ర" నిర్వహించుటకు కావలసిన ఏర్పాట్లు చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజారంజక పరిపాలనతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో సంకల్ప యాత్ర చేపడుతున్నట్లు రావుల శేషగిరి ప్రకటనలో పేర్కొన్నారు. సంకల్ప యాత్ర కార్యక్రమం 2026 ఏప్రిల్ 9 వ తేదీన గురు వారం సాయంత్రం 6:00 గంటలకు, గాజుల రామారం డివిజన్‌లోని కైసర్ నగర్ వాగ్దేవి స్కూల్ వద్ద రేణుకా ఎల్లమ్మ, నల్ల పోచమ్మ గుడి నుండి ప్రారంభమవు తుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రావుల శేషగిరి కోరారు.

గురువారం, తెలంగాణ
09 ఏప్రిల్ 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సహజ మరణానికి యూబీఐ 10 లక్షల బీమా

### తెలంగాణ ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (నినాదం) :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యు బి ఐ ) తీపి కబురు అందించింది. తమ బ్యాంకులో శాలరీ అకౌంట్ కలిగిన ఆర్టీసీ సిబ్బందికి సామాజిక భద్రతను మరింత పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నదని తెలంగాణ ఆర్టీసీ ఎండీ వై నాగిరెడ్డి తెలిపారు. ఇప్పటివరకు కేవలం ప్రమాదవశాత్తూ జరిగే మరణాలకు మాత్రమే వర్తిస్తున్న బీమా సౌకర్యాన్ని, ఇప్పుడు సహజ మరణాలకు ( నాచురల్ డెత్) కూడా వర్తింపజేస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఎండి పేర్కొన్నారు.

**ఆర్టీసీ ఉద్యోగులు సహజ మరణానికి 10 లక్షల ఆర్థిక భరోసా...**

యూనియన్ బ్యాంక్‌లో శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగి సహజంగా మరణించినా వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ కంపెనీ వారి నిబంధనల మేరకు రూ. 10 లక్షల ఉచిత బీమా సొమ్ము అందుతుందన్నారు.

**ఏప్రిల్ 1 నుండి అమలుకు ఆదేశాలు**

ఈ నూతన నిబంధన 2026, ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ ఉచిత బీమా సౌకర్యం కోసం ఉద్యోగులు రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. గతంలో ఉన్న రూ. 1 కోటి ప్రమాద బీమా సౌకర్యం యథాతథంగా కొనసాగుతూనే, ఈ సహజ మరణ బీమా అదనంగా చేర్చడానికి టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి చేసిన ప్రత్యేక సూచనల మేరకు యూనియన్ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకోవడంతో ఆర్టీసీ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరీయడంతోపాటు, ఎండి నాగిరెడ్డి చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది

### వైద్య, ఆరోగ్య చేతుల మీదుగా అవార్డు



**దుబ్బాక, ఏప్రిల్ 08: (నినాదం) :** దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు అంతర్జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగిందని సూపరిండెంట్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్ అన్నారు. బుధవారం దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు... దుబ్బాక ఆస్పత్రిలోని అన్ని విభాగాల డాక్టర్స్, నర్సింగ్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఆరోగ్య శ్రీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది అందరి కృషి పట్టుదల సహకారంతో దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి మూడు రకాల అవార్డులు రావడం జరిగిందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న రాజకీయ నాయకులకు మరియు ప్రింటింగ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పేరు పేరున అందరికి ధన్యవాదములు. ముఖ్యంగా శానిటేషన్ సిబ్బందికి అభినదనలు ప్రభుత్వం నుండి మరింత సహకరం అందిస్తే మోకాళ్ళ చిప్పల మార్పిడితో పాటు కంటి ఆపరేషన్లు ఆస్పత్రిలో చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.

## మానసిక ఆరోగ్యం భావోద్వేగాల శ్రేయస్సుపై అవగాహన



**దుబ్బాక, ఏప్రిల్ 08:(నినాదం) :** దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై బుధవారం జాతీయ టాస్క్ ఫోర్స్ లో భాగంగా అధ్యాపకులు విద్యార్థులలో మానసిక ఆరోగ్యం భావోద్వేగాల సామాజిక శ్రేయస్సు, విద్యార్థుల సంక్షేమం విద్యా ఒత్తిడికి డ్రపౌట్ కు వ్యతిరేకంగా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై డాక్టర్ మహమ్మద్ సాదత్ అలీ దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పీపీటీ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాహమ్మద్ సాదత్ అలీ మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఆరోగ్యానికి భావోద్వేగాల నియంత్రణ లేకపోవడం ఒక కారణమని తెలిపారు. సామాజిక శ్రేయస్సు అనుసరించి విద్యార్థులు భావోద్వేగాలయిన కోపం, ద్వేషం,అసహనం,నిరాశ, మొదలుగునవి నియంత్రించుకొని తమలోని బలహీనతలను అధిగమించి, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధిలో భావోద్వేగాలు చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ఉండే బలాలను గుర్తించి, బలహీనతలను అధిగమించి నిత్యజీవితంలో వచ్చే సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలుగుతారని తెలిపారు. భావోద్వేగాల నియంత్రణ లేకపోవునట్లయితే మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని అలాగే విద్యార్థుల్లో నిరాశ నిస్పృహాలు ఏర్పడతాయని తెలిపారు. నిజ జీవితంలో వచ్చేఅనేక సమస్యలకు నిపుణుల సహకారశీ తీసుకొని అధికమించినట్టయితే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ భవాని అధ్యాపకులు ,వెంకట్ రెడ్డి వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం



**సిద్దిపేట ఏప్రిల్ 8(నినాదం):** సిద్దిపేటజిల్లా బెజ్జంకి మండలంలోని గుండారం ప్రాథమిక పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుండారం గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి భీమయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ భీమయ్య మాట్లాడుతూ మాక్ పార్లమెంట్ ను ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం, పిల్లలలో ప్రజాస్వామ్య వ్యవస్థ గురించి అవగాహన కల్పించడం చాలా మంచి విషయం అన్నారు.విద్య కు సంబంధించి పిల్లలకు ఎలాంటి అవసరం ఉన్న సహకరిస్తారని తెలిపారు. పిల్లలు చక్కగా తమ పాత్రను పోషించారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్జిటి యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ నాగవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, రవీందర్,శిరీష ,హరీష పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

### శాసనసభ్యులు కాలే యాదయ్య





**చేవెళ్ళ ఏప్రిల్ 08(నినాదం):** పేద ప్రజలకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.బుధవారం చేవెళ్ళ నియోజకవర్గం శంకర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపాలిటీకి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 47 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 20,68,000 రూపాయల గల విలువైన చెక్కులను, అలాగే కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పథకాల కింద 50 మంది లబ్ధిదారులకు రూ. 50,05,800 విలువైన చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం నిజమైన ఆశాకిరణంగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అలాగే కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితవాడ రోడ్లకు అన్యాయం..

- అభివృద్ధికి రాజకీయ రంగు
- ఎమ్మెల్యేను బదనం చేస్తున్న చోటామోటా కాంగ్రెస్ నాయకులు
- సిపిఐ నాయకురాలు కంచర్ల స్వర్ణలత



**అశ్వాపురం, ఏప్రిల్ 8 (నినాదం):** ఏళ్ల నాటి దళిత వీధులకు సిసి రోడ్లు పోయకుండా అభివృద్ధికి రాజకీయ రంగు పులుముతూ పదవులు ఉన్నాయన్న ధీమాతో ఇష్టాను సారంగా వ్యవహరించడం సరికాదని సిపిఐ నాయకురాలు, వార్డు సభ్యులు కంచర్ల స్వర్ణలత అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అమెర్ద గ్రామపంచాయతీలో అధికార పార్టీలో ఓ చోటామోటా నాయకుడిగా చలామణి అవుతూ అభివృద్ధిలో గ్రామస్తుల ప్రమేయం లేకుండానే ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ 30 ఏళ్లనాడు ఏర్పడిన అంబేద్కర్ నగర్ గ్రామంలో ఉన్న మట్టి రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉంది. గ్రామంలోని దళితవాడ వీధులను సిసి రోడ్లుగా వేసేందుకు ప్రతిపాదనలు చేస్తున్న సందర్భంలో సంబంధిత అధికారులకు ప్రపోజల్ చేస్తున్న విషయంలో గ్రామంలోని ప్రధాన రోడ్డైన దళితవాడ రోడ్లను వదిలి గత కొన్ని ఏళ్ల క్రితం ప్రభుత్వ ప్రమేయం లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నివాసాలు ఏర్పరచుకున్న వారి వీధులకు సిసి రోడ్లకు ప్రతిపాదనలు పంపి అభివృద్ధికి రాజకీయరంగును పులుముతూ నిబద్ధత, నిస్వార్థంగా పనిచేస్తున్న పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం పాయం వెంకటేశ్వర్లు ను అమెర్ద పంచాయతీలో తామే నాయకులు మని చలామణి అవుతున్నవారు తప్పుదోవ పట్టిస్తూ బదనాం చేస్తున్నారని ఆమె విచారం వ్యక్తం చేశారు. 2004లో బూర్గంపాడు నియోజకవర్గంలో పాయం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అంబేద్కర్ నగర్ గ్రామంలో ఆయన ఓ జెండా ఆవిష్కరణకు వచ్చిన తరుణంలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అభివృద్ధిలో ఎటువంటి తారతమ్యాలు లేకుండా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేకు ఇక్కడ అమీర్ధ పంచాయతీలోని ఉప సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తితో పాటు ఆయనకు వంత పాడే కొందరు వ్యక్తులతో కలసి ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన ఇంటి ముందు సిసి రోడ్డు వేసుకొని మిగిలిన దళితుల బజార్లను గాలికి వదలడమే కాకుండా మిగిలిన ఆ రెండు రోడ్లు సిసి రోడ్లుగా చూడాలంటే మరో ఐదేళ్ల కాలం పడుతుందని సవాళ్లు చేయడం వారి సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తో పాటు సంబంధిత అధికారులు అంబేద్కర్ నగర్ లో జరుగుతున్న రాజకీయ కక్ష సాధింపులు ఇక్కడ నాయకులుగా చలామణి అవుతున్న వారి ఆగడాలపై దృష్టి చారించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులందరితో కలిసి ఆందోళన చేస్తామన్నారు.

# మహనీయుల త్యాగలు గుర్తించాలి





**వికారాబాద్, ఏప్రిల్ 8(నినాదం ):** సమసమాజ నిర్మాణంలో జీవితాలను త్యాగం చేసిన మహనీయులను మరువద్దని దళిత నాయకులు అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఈ నెల 14 జరుపుకోనున్న తరుణంలో భీందీక్ష లో భాగంగా ఆయన విగ్రహాలకు నిత్యం నిత్యమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంతో నిష్టతతో నిర్వహిస్తున్న కార్యమానికి రోజు రోజుకు ఆధరణ పెరుగుతోంది. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ సమాజం కోసం నిస్వార్థ సేవలు చేసిన మహానీయుల సేవలను నేటి తరంతో పంచుకునే ప్రయత్నంలో భాగమే నిత్యమాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత నిచ్చే వారు అధికమైయ్యారని దీంతో మంచి అన్నది బలహీనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి చేసిన మహనీయుల సేవలను గుర్తు చేస్తూ మంచిని ప్రభోదించాలన్న సంకల్పంతో నిత్యమాల కార్యక్రమం చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా యువతలో మార్పు జరగాలని వారిని భాగస్వాములను చేస్తున్నట్లు చెప్పారు. దేశం కోసం సమసమాజం కోసం మహనీయులు పడిన వెతలను కథలుగా తెలపాలని అప్పుడే దేశం విలువ, త్యాగం విలువ చేయాల్సిన పని విలువలు వంటపడతాయని అన్నారు. మహనీయుడు మాన్యవార్ కాన్సీరామ్ జయంతి మార్చి 15 నుండి జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలో క్రమం తప్పకుండా నిత్యమాలలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఆనందం, సీనియర్ దళిత నాయకులు చంద్రశేఖర్, ఏసుదాసు, జె చంద్రం, రాంచంద్రయ్య, శివరాజ్, పరమానందం, జాన్, పద్మారావు, రత్నం, శ్యామ్ రావు, చంద్రం, లక్ష్మణ్, సుదర్శన్, గాలయ్య, ప్రకాష్, రవి కుమార్, కృష్ణ, బద్రి, నర్సింలు, సుధాకర్, శ్రీనివాస్, ప్రసాద్, బషీర్, గౌస్, మౌళాన, అక్షర పాల్గొన్నారు.

## మార్కెట్ ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**కొడంగల్, ఏప్రిల్08(నినాదం)**

ప్రతి బుధవారం కొడంగల్ లో జరిగే మార్కెట్ కి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు తనతండ్రి ర్యాలపేట రాములు జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్. మధుసూదన్ యాదవ్ తెలిపారు. మార్కెట్ యార్డులో బుధవారం రెండో వార్డు కౌన్సిలర్ వాణిశ్రీ చలివేంద్రం ప్రారంభించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ కు వచ్చే ప్రజలకు మంచినీళ్లు అందించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు మధుసూదన్ యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# నర్మెటలో ఘనంగా హిందూ సమ్మేళనం




**సిద్దిపేట ఏప్రిల్ 8 (నినాదం):** నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో బుధవారం రోజున నర్మెట ఉప మండల హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దత్తక్షేత్రం రాంపూర్ వ్యవస్థాపకులు శ్రీపాద శర్మ, తెలంగాణ ప్రాంత సామాజిక సద్భావన సంయోజకులు నల్లన్ చక్రవర్తుల రామకృష్ణ, అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గ ప్రసాద్, మహిళా మూర్తి, నర్మెట్ట గ్రామ సర్పంచ్ శనిగరం స్వాతి బాబు, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు అనంత రాజయ్య, ఉపాధ్యక్షుడు సాధనబోయిన రాజేందర్, కోశాధికారి బండోజు రాజ్ చారి, సహాయ కార్యదర్శి వెంకట కృష్ణారెడ్డి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ఎస్ఎస్ సభ్యులు, బిజెపి నర్మెట్ట గ్రామ శాఖ అధ్యక్షుడు సింహ కిషోర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందు సంస్కృతి సాంప్రదాయాలు పలు అంశాల పైన ప్రసంగించారు.

## ఆక్సిజన్ పార్కులో యోగా శిక్షణ





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (నినాదం):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 34 వ రోజు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని గాజులరామారం సర్కిల్లోని ప్రాణవాయు ఆక్సిజన్ పార్కో యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా శిక్షకులు సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ ప్రతినిత్యం చేసే యోగాసనాలను చేస్తూ చూపించారు. ఈ యోగా కార్యక్రమం లో గాజులరామారం సర్కిల్ లోని వివిధ శాఖల అధికారులు ,మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బుధవారం ఉదయం 6.00 గంటలకు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమం లో మొత్తం 50 మంది వివిధ శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి

### బిజెపి సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి

### నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం





**మల్కాజిగిరి, ఏప్రిల్ 8 (నినాదం):** నేరేడ్‌మెట్ యాప్రాల్ డివిజన్‌లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, నేరేడ్ మెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి రామ హౌసింగ్ కాలనీ కొత్త సిసి రోడ్ల గురించి జోనల్ కమిషనర్ కమిషనర్ కి చేసిన వినతి మేరకు, కాలనీలో రూ.33 లక్షల వ్యయం తో సీసీ రోడ్లకు శాంక్షన్ కాగా బుధవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ సినియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండి, కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ దృష్టికి వచ్చిన వెంటనే అధికారులను నిరంతర ఫాలప్ చేసి పూర్తి చేయించడం జరిగిందని, కాలనీలో సమస్యలు ఏమైనా తమ రిషి తీసుకొస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం స్థానిక కాలనీ వాసులు ఎంపీ ఈటల కి, మాజీ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.